అడుగు పెడుతున్న నా పెద్ద కుమారుడిని ద్వేషించసాగాడు.

ఆఖరికి మేమిద్దరం విడిపోక తప్పలేదు. మా యిద్దరికీ కలిగిన అబ్బాయిని నా భర్తకే ఇచ్చేశాను. నా కన్నా వాడి అవసరం ఆయనకే ఎక్కువ వుందని నాకు తెలుసు. ఆ బిడ్డ పేరు సచ్చిదానంద. వాడికిప్పుడు నాలుగేళ్ళు.

పాలోస్ నుంచి కూడా నాకేమీ లభించ లేదు. నృత్యం నేర్పగా వచ్చే సంపాదనతో నా బిడ్డలను పోషిస్తున్నాను. పాలోస్‌తో కలిసివున్న రోజుల్లో కూడా నా బిడ్డల కోసం సంపాదించే దాన్ని. 'నిన్నైతే పోషిస్తాను. నీ ఇద్దరు పిల్లల్నీ నేనెందుకు పోషించాలి?' అన్నాడొకసారి. అప్పటి నుంచీ నా బిడ్డల పోషణకై డాన్స్ పాఠాలు చెప్పేదాన్ని.

సచ్చిదానంద్ తెలివైన వాడు. తన తల్లిని తాను వారానికి రెండు సార్లు మాత్రమే చూడగలనని తెలుసుకున్నాడు. నేను తల్లిని, వాడు నా బిడ్డ. అందువల్ల పాలోస్‌తో మాట్లాడి వారానికి వాడిని రెండుసార్లు చూసుకునే ఏర్పాటు చేసుకున్నాను. విడి పోయినా నా రెండవ భర్తా నేనూ ఈనాటికీ మంచి స్నేహితులమే.

నా పెద్ద కుమారుడు రజిత్‌కు 21 సంవత్సరాలు వచ్చాయి. వాడు తన తండ్రి అయిన నా మొదటి భర్త దగ్గరికి వెళ్ళి పోవడానికి నిర్ణయించుకున్నాడు. పాలోస్‌ను విడిచి రావడం కూడా సరైన నిర్ణయం కాదని వాడి అభిప్రాయం. తన వల్లనే మేమిద్దరం విడిపోయామనీ, తన కారణంగానే నా జీవితం ఇలా అయిందనీ వాడి నమ్మకం. తాను వెళ్ళిపోతే, నేనూ పాలోస్ మళ్ళీ కలుస్తామని కూడా వాడినమ్మకం. కాదని చెప్పినా వినకుండా నన్ను విడిచి వెళ్ళిపోయాడు.


నాతో ఇటుపై జీవించలేనని చెప్పి, నాకుమార్తె రజని పెళ్ళి చేసుకుని వెళ్ళి పోయింది.

హఠాత్తుగా నేను ఒంటరిదాన్నయ్యాను. ఇటుపై నేను ఎవరి కోసం డబ్బు సంపాదిం చాలి? నా ఒక్క పొట్ట కోసం ఇన్ని డాన్స్ పాఠాలు ఎందుకు చెప్పాలి? డాన్స్ పాఠాలు తగ్గించుకున్నాను. నృత్య ప్రదర్శన లివ్వ సాగాను. సాంఘిక సేవ ప్రారంభించాను.

నా భర్త లిద్దరూ తన్నిన కారణంగా నేను వారికి దూరం కాలేదు. భర్త చేత ఒక్కసారి కూడా తన్నులు తినని భారత స్త్రీ వుందంటే నేను నమ్మలేను. పురుషుడు స్త్రీని తన్నడం తన జన్మహక్కుగా భావిస్తాడు. నా భర్త లిద్దరికన్నా చదువు, సంస్కారాల్లోనూ, కళా కారిణిగానూ నేనెప్పుడూ ఉన్నత స్థానంలోనే ఉన్నాను. వారూ అలాగే భావించి నా కన్నా బలవంతులు, గొప్పవారు అని రుజువు చేసుకునేందుకు నన్ను కొట్టేవారు.

శరీరానికి తగిలిన దెబ్బలు మానిపోతాయి. మనసుకు తగిలిన గాయాల్లో కొన్ని మాను తాయి. కొన్ని ఆలస్యంగా మానుతాయి. కొన్ని ఎప్పటికీ మానవు.


విడాకులు తీసుకున్న స్త్రీగా ఈ సమాజం లో బ్రతకడం కూడా కష్టమే. నా మొదటి భర్త రాజగోపాల్ నుంచి విడాకులు తీసుకున్న ప్పుడు నాకు పరిచయం వున్న వాళ్ళు, నా కొలీగ్స్ అంతా— పిలవగానే నేను పరుగెత్తు




కుంటూ వచ్చేస్తారనుకునే వారు. రెండవసారి విడాకులు తీసుకున్న నేను, ఇంకా మలక నయ్యాను. ప్రతిదానికీ ఎదురు తిరిగి పోట్లాడ వలసి వచ్చేది. ఈ సారి మాత్రం సమాజాన్ని గురించి ఆలోచించడం, సమాజాన్ని పట్టించు కోవడం మానేశాను. నా గురించి ఆలోచిం చడం ప్రారంభించాను. నా గురించి బ్రతకడం ప్రారంభించాను.

వైవాహిక జీవితంలో ఎన్నో ఒడుదుడు కుల నెదుర్కొంటున్న స్త్రీలకు నా జీవితం ఓ పాఠం నేర్పుతుందనీ, ఏ స్త్రీ చెయ్యని సాహసం చేస్తూ, నా జీవితాన్ని మీ అందరికీ చెపుతున్నాను.

— కిశోర్.జె.



ఉదయం నుండి పైసా అప్పు దొరక్క సతమతమైపోతున్నాడు అప్పారావ్— కాలు గాలిన పిల్లిలా ఆ రోడ్లమ్మట అటూ ఇటూ తిరగసాగాడు. ఇంతలో దూరంగా మల్లికార్జున్ రావటం కనిపించింది. "ఆ దొరికాడు..." అనుకుంటూ అప్పారావు ఎదురెళ్ళాడు. "గు రూ! ఓ పాతిక అప్పు కావాలి. నేను నీకు నూట డెబ్బై ఐదు ఇవ్వాలి కదా... ఈ పాతిక కలిపి రెండు వందలు. ఇప్పుడు నాతో వచ్చినా ఇస్తాను. లేదా— రేపు తీసుకున్నా సరే" అన్నాడు బింకంగా పోజుపెడ్తూ. "సరే. ఇదిగో పాతిక... పద... రెండు వందలు ఇప్పిస్తువ్.." అంటూ అమాయకంగా మల్లికా ర్జున అప్పారావ్ వెనక బయల్దేరాడు. దారిలో అప్పారావ్ ఒక హోటల్లో దూరి గొంతుకి అందే వరకూ తిన్నాడు. కనీసం కాఫీ తాగుతావా అని కూడా మల్లికార్జున్‌ని అడక్కపోవటం ఆశ్చర్యమనిపించింది. ఎలాగో లా ఓర్చుకుని ఇవతలికి వచ్చాడు. బయటికి వచ్చిన అప్పారావ్—బ్రేవ్‌మని తేన్పి—ఎదురుగా వున్న కిళ్లీ షాప్ దగ్గర ఆగి— "అప్పుగా రెండు వందల రూపాయాలు ఇస్తావుటోయ్" అని అడిగాడు మామూలుగా. "పో—పోవయ్యా" అన్నాడు షాపతను. "మరేం చేస్తాం మల్లి కార్జున్ ఓ రెండేళ్లాగు. నీ 200లు ఇచ్చేస్తా" అంటున్న అప్పారావ్‌వైపు మల్లికార్జున్ విలువు గుడ్లేసుకున్నాడు.